## కోదండరామున్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ ఆశోక్‌బాబు

**ఒంటిమిట్ట, ఏప్రిల్18, ప్రభాతవార్త:**



కోదండరామలయంలో ఆశోక్‌బాబు

స్ధానిక కోదండరామాలయాన్ని మజీ ఎమే ్మల్సీ ఆశోక్‌బాబు సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ ఆర్చకులు ఆయనకు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. ఆలయ చరిత్ర గురించి ఆర్చకులు తెలియజేశారు. ఈసందర్భంగా ఆశోక్‌బాబు స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం తీర్ధ ప్రాసాదాలు స్వీకరించారు. ఆలయంలో శిల్ప సంపద ఆద్భుతంగా వుందని కోనియాడారు. ఈ కార్యక్రమంలో మండలప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, టిడిపి నాయకులు మెదుగుల సరసింహాలు,లాయర్ రామదాసు, ఆంజనేయరెడ్డి, కిరణ్‌స్వామి, శ్రీహరి, లాయర్ ఆదినారాయణ,రమణ, పివి రమణ, మామిళ్ళ ఈశ్వరయ్య, కృష్ణయ్య,మౌలాలీ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 19 ఏప్రిల్ 2023




మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కడప విమానాశ్రయంలో కలసిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# వచ్చేది టిడిపి ప్రభుత్వమే చంద్రబాబు నాయుడు

## జగన్ సీమ ద్రోహి
## క్రైంకే సవాల్‌గా మారిన వివేకా కేసు
## వివేకా కుమార్తె సునితకు అభినందనలు
## పనిచేసే వారికి గుర్తింపు
## టిడిపి ప్రాంతీయ సదస్సులో చంద్రబాబు











**కడప, ఏప్రిల్ 18 ప్రభాతవార్త బ్యూరో :**

మాజీ మంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి హత్య కేసు క్రైం థ్రిల్లర్‌ను తలపిస్తూ దేశంలోనే క్రైంకే సవాల్‌గా మారిందని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. వివేకా హత్యను తమపై నెట్టి గత ఎన్నికల్లో సానుభూతి పొంది అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి తర్వాత ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. టిడిపి జోన్-5 ప్రాంతీయ సదస్సు మంగళవారం కడప నందు జరిగింది. ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ వివేకా కేసులో దోషులను రక్షించేందుకు వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ కేసు అధికారులకు కేసు స్టడిగా ఉపయోగపడుతుందన్నారు. తన తండ్రిని చంపిన వారెవో తెలియాలని పోరాడుతున్న సునీతను బాబు అభినందించారు. ఇలాంటి వారికి అందరూ సంఘీభావం తెలపాలని సూచించారు. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని తాము అనచివేస్తే ఈ ప్రభుత్వంలో హత్యలు, దౌర్జన్యాలు, బలహీన వర్గాలపై దాడులు చేస్తూ ప్రతిపక్షాలు, పత్రికలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసు ప్రజా కోర్టులో పెడతామని వీరి నాటకాలు చూసి ఊసరవెళ్ళే సిగ్గపడుతుందన్నారు. జగన్ నమ్మకం కాదని ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రమని తీవ్ర స్థాయి మండిపడ్డారు. తమ హయాంలో ఉద్యోగులకు ఠంచన్‌గా జీతాలు చెల్లించేవారమని రంజాన్ సందర్భంలో తోఫా ఇచ్చేవారమన్నారు. పైచాచిక ఆనందం పోందే జగన్‌మోహన్‌రెడ్డికి ఇదే ఆఖరి అవకాశమని జోష్యం చెప్పారు. తప్పుడు కేసులు బనాయిస్తే తాము బయపడమని ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చే పార్టీ టిడిపి అన్నారు. 2009,2014, 2019 ఎన్నికల్లో ఓట్లు ఎలా వచ్చాయో తెలుసుకొని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక క్కరూ పనిచేయాలని నామమాత్రంగా పనిచేస్తే కుదరదని హెచ్చరించారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని వైనాట్ పులివెందుల అని అన్నారు. మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు గెలవడంతో వైసిపిలో భూకంపం ప్రారంభమైందన్నారు. తాము అధికారంలో ఉండి ఉంటే కడప ఉక్కు పరిశ్రమ పూర్తి అయ్యేదని ఈ స్టీల్ ప్లాంట్‌కు ఎన్నిసార్లు శంఖుస్థాపన చేస్తోరో జగన్‌కు సిగ్గులేదా అని ప్రశ్నించారు. నా హయంలో రాయలసీమలో ప్రాజెక్టులను పరుగులు పెట్టించి 8,500 కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలవరం పూర్తి అయితేనే సీమ సస్యశ్యామలం అవుతుందని, పట్టిసీమను నిర్మించి 100 టిఎంసిల నీటిని శ్రీశైలంకు తరలించడం వల్లనే సీమ ప్రాజెక్టుల్లో నీరు ఉంటుందన్నారు. టిడిపి హయాంలో 5.5లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడంతో పాటు రాష్ట్రానికి 16 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చామని అంతేగాక కియా పరిశ్రమను తెచ్చిన ఘనత తమదేనని పునర్ధఘాటించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని భవిష్యత్‌లో వారికి పదవుల్లో పెద్ద పీత వేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ స్థాపించి 45 సంవత్సరాలు అయిందని ఎప్పటికప్పుడు పార్టీ అభివృద్ధికోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని విషయాల్లో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. రాబో యే ఎన్నికల్లో ఒక్క బోగస్ ఓటు లేకుండా చూసే బాధ్యత ఎమ్మెలే , నియోజకవర్గ ఇన్‌చార్జీలేదేనన్నారు. సదస్సు లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, హిందుపురం పార్లమెంట్ పరిధిలోని 35 నియోజకవర్గాలకు చెందిన ఇన్ చార్జీలు ఇతర నేతలు పాల్గోన్నారు. అనంతరం పెద్ద దర్గాను సందరి ్శంచి అక్కడ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి దర్గాలో చాందర్‌ను సమర్పిం చారు. అక్కడ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్














## బద్వేలుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాక

**బద్వేలు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి బద్వేలుకు వస్తున్న సందర్భంగా పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. మంగళవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నివాసంలో బస చేయనున్నారు. రాత్రి బద్వేలు పరిస్థితులపై మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నేత రితీష్ రెడ్డిలతో సమీక్షించనున్నారు. అనంతరం బుధవారం ఉదయం 9 గంటలకు ఎస్‌బివిఆర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న దివంగత మాజీ మంత్రి బిజివేముల వీరారెడ్డి ఘాట్ వద్ద పెద్దాయన వీరారెడ్డికి నివాళులర్పిస్తారు. అక్కడి నుండి చెన్నంపల్లెలో ఉన్న ఆర్‌ఆర్ కన్వెనర్షన్ హాల్‌కు చేరుకొని కార్యకర్తలతో సమావేశమై ప్రసంగిస్తారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాకతో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలలో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. అంతే కాకుండా చంద్రబాబు రాకతో బద్వేలు రాజకీయ పరిస్థితులు కూడా మార్పులు చేర్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. బద్వేలులో తెలుగుదేశంకు పూర్వ వైభవం తెచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నేత రితీష్ రెడ్డి కృషి చేస్తున్న నేపథ్యంలో చంద్రబాబు రాక మరింత ఉత్సాహం రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. ఇప్పటికే నాయకులు, కార్యకర్తలు అధినేత చంద్రబాబు కోసం సర్వం సిద్ధం చేసి ఎదరు చూస్తున్నారు.




## ముందస్తు పన్నుల చెల్లింపునకు 5శాతం తగ్గింపు

### – డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



నిర్దేశించుకున్న పన్ను వసూలు లక్ష్యాలను అధిగమించేందుకు ప్రయత్నిం చి నట్లు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం కడప నగరపాలక సంస్థ లోని ఆయన ఛాంబర్‌లో డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ 2022- 23 ఏడాది మార్చి నాటికి 94శాతం పన్నులు వసూలు అయినట్లు తెలిపారు. రూ.46.89 కోట్లకు గాను రూ.44.23 కోట్లు వసూలు అయినట్లు వెల్లడించారు. 2023-24 లక్ష్యాలను అధిగమిస్తామని కూడా చెప్పారు. ఈనెల ఆఖరిలోపు అడ్వాన్స్‌గా పన్నులు చెల్లించిన వారికి 5శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కడప నగర స్థిరవాసులను కోరారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

ములకల చెరువు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:




అగ్నిమాపక వారోత్స వాల సందర్భం గా 18వ తేదీ 5వ రోజు మంగళవారం రామకృష్ణ ఫిల్లింగ్ స్టేషన్ మదనపల్లి రోడ్డు నందు పెట్రోలు బంక్ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిం చడం జరిగింది. అగ్ని ప్రమాదాలు జరిగి నప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి వారికి తెలిపి కరపత్రాలను అంద జేశారు. ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ములకల చెరువు అక్కడ సిబ్బందికి అగ్ని ప్రమా దాలు జరిగినప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలను తెలిపారు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు 08582-294455, 101, 9963736976 అగ్ని మాపక కేంద్రాలకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ముల కల చెరువు అగ్నిమాపక సిబ్బంది, లీడింగ్ ఫైర్‌మెన్లు కృష్ణయ్య, గణేష్ కుమార్, వీరభద్రారెడ్డి, ములకల చెరువు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిమాపక అవగాహన సదస్సు

దువ్వూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



మైదుకూరు అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్స వాల సందర్భంగా మంగళవారం దువ్వూరు పరిధిలోని పలు చోట్ల అగ్నిమాపక సద స్సులు నిర్వహించారు. మైదుకూరు అగ్నిమాపక సిబ్బంది మండలంలోని సూర్య గ్యాస్ గోడౌన్ నందు ఎల్‌పిజీ సిలిండర్ల ప్రమాదాల నివారణ, తీసుకోవా ల్సి న జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించారు. సిలిండర్ల ద్వారా ప్రమాదం జరిగితే ఎలా అరికట్టాల్సి విషయాలు తెలిపారు. కానగూడూరు పెట్రోలు బంకులో జరిగే ప్రమాదాల పట్ల జాగ్రత్తలు, తీసుకోవాల్సి న చర్యలు, ఉన్న పరికరాలను ఎలా వాడాలో వివరించారు. ఏదైనా అగ్ని ప్రమాదాల సమాచారం కావాలంటే 101ని సంప్రదించాలని మైదుకూరు అగ్నిమాపక అధికారి శివప్ప తెలిపారు. కార్యక్రమం లో డీలర్లు ఓబులకొండారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులను కించపరిచిన నారా లోకేష్

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



దళితులకు విదేశీ విద్యా దీవెన ద్వారా వాళ్లు పీకింది ఏమీ లేదు. పొడి చింది ఏమీ లేదని అజ్ఞానంగా మాట్లాడిన నారా లోకేష్ బేషరతుగా దళిత జాతికి క్షమాపణ చెప్పాలని జై భీమ్ మాల మహా సేన అధ్యక్షులు వైఎస్ఆర్‌సీపీ దళిత నాయకులు పల్లెకొండు సంపత్ డిమాండ్ చేశారు. దళితులు విజ్ఞానవంతులు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆనాడే లండన్ యూనివర్శిటీలో చదివారు. ఈనాడు విదేశాలలో చదివే అనేక ఉన్నత స్థాయిలో దళిత బిడ్డలు ఉన్నారు. గతంలో చంద్రబాబు దళితులు శుభ్రంగా ఉండరంటే ఇప్పుడు ఆయన కొడుకు దళితులు పీకేది ఏమి అని అనడం చాలా దుర్మార్గం. రాబోయే రోజుల్లో దళితుల ఆగ్రహానికి తెదేపా గురికాక తప్పదని గత ఎన్నికలలో 23 వచ్చాయి. ఈ సారి దళిత బిడ్డల ఆగ్రహంతో కనీసం 10 సీట్లు కూడా తెచ్చుకోలేరని కనీసం ప్రత్యక్ష ఎన్నికలలో ఒక వార్డు మెంబరుగా కానీ గెలవలేని అజ్ఞాని లోకేష్ ఇలా మాట్లాడడం దళిత జాతిని అగౌరవ పరచడమే అన్నారు. తక్షణమే దళితులకు క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.

## అభివృద్ధిని విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మదనపల్లె, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి ని పూర్తిగా విస్మరించాయని సిపిఐ, సిపిఎం నాయకులు తెలిపారు. మంగళ వారం ప్రచారభేరీ కార్యక్రమం ఐదవ రోజు కొనసాగింది. ఎన్‌టిఆర్ సర్కిల్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు కరపత్రాలు పంచుతూ ర్యాలీ నిర్వ హించారు. ఈసందర్భంగా సిపిఐ నాయకులు క్రిష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళిలు మాట్లాడుతూ వైసిపి నాయకులు ప్రజాప్రయోజనాలను పూర్తిగా విస్మరించా రన్నారు. నాలుగేళ్ళలో నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆర్థిక అరాచకాలను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం కూడా బిజెపికి మద్దతు పలుకుతూ మతతత్వ విధానాలను ప్రోత్స హిస్తోందన్నారు. మదనపల్లెకు జిల్లా స్థాయి హోదాను ప్రకటించకపోవడం, రైల్వేలైన్ పక్కదారి పట్టడం నాయకుల నిర్లక్ష్యమే అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాచేస్తూ రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తు న్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుమల, నాగన్న పాల్గొన్నారు.

## వైసిపి వ్యతిరేక విధానాలే పార్టీ ఓటమికి నాంది

### మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

రామసముద్రం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలే వైకాపా పార్టీ ఓటమికి నాంది అని టిడిపి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని కమ్మవారిపల్లె, ఎలకపల్లె గ్రామాల్లో ఇదేమి ఖర్మ మన రాష్టానికి అన్న కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారన్నారు. రైతులను నట్టేట ముంచారని, ఎరువుల ధరలు భారీగా పెంచడం డ్రిప్పు పరికరాలు ఇవ్వటం లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ కుమార్‌గౌడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ సీతప్ప, వెంకటరమణనాయుడు, సుధాకర్‌రెడ్డి, మదనాయుడు, మధుయాదవ్, సతీమ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలి : సీపీఐ డిమాండ్

జమ్మలమడుగు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



ప్రభుత్వాలు మారినా పాలక వర్గం మారినా ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ యాజ మాన్యంతో మాట్లాడి సిమెంటు ఫ్యాక్టరీ నిర్మించడంలో పూర్తిగా విఫలమయ్యారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూలె వెంకట సుబ్బారెడ్డి, చంద్రశేఖర్లు పాలక వర్గాలను డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ 1995 లో 2007లో, 2010లో ఇలా మూడుపర్యాయాలుగా రైతుల నుంచి భూములు తీసుకుని వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆశ చెప్పి 30 సంవత్స రాలకు పైగా అయినప్పటికీ సిమెంటు యాజమాన్యం వారు, పాలక వర్గాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. 2016లో రెండు దఫాలుగా పర్యావరణ సదస్సు లు నిర్వహించి ప్రజల నుంచి ఎలాంటి అభిప్రాయం తీసుకో కుండానే వారిపై సిమెంటు ఫ్యాక్టరీ వారు రెవెన్యూ సిబ్బంది తప్పుడు కేసులు బనాయించి అనేక ఇబ్బందులకు గురి చేశా రన్నారు. నేటితో జమ్మలమడుగు కోర్టు వారు తప్పుడు కేసుగా నిర్ధారించి కొట్టి వేయడం జరిగిందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం యాజమాన్యంతో మాట్లాడి ఫ్యాక్టరీ నిర్మాణం దశగా అడుగులు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రాయలసీమ సమితి అధ్య క్షులు సీపీఐ కార్యదర్శి ప్రసాద్, భూ నిర్వాసిత రైతులు గంగరాజు, పాములేటి, భాస్కర్‌రెడ్డి, రాజమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

### – హౌసింగ్ డీఈ శ్రీహరి

బి.కొత్తకోట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:

జగనన్న లేఅవుట్లలోని పక్కా ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని హౌసింగ్ డీఈ శ్రీహరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బద్దిపల్లె గుట్ట హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించారు. లేఅవుట్లలోని ఇళ్ల నిర్మాణం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాతో వెరిఫికేషన్ చేస్తు న్నట్లు ఆయన చెప్పారు. కాలనీలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని లబ్ధిదారు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ఇప్పటికే కాలనీలో బోరు వేయడం జరిగిందని త్వరలో పైపులైను సైతం పూర్తి చేసి బోరు కనెక్షన్ ఇచ్చి లబ్ధిదారులకు నీటి సౌకర్యం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జగనన్న లేఅవుట్ల నిర్మాణాల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈలు, సచివాలయ సిబ్బంది, జగనన్న హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

### – సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి

కడప క్రైం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాలని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మంగళవారం కడప అగ్నిమాపక కేంద్ర పరిధిలో గల గరీస గ్యాస్ ఏజెన్సీ మరియు ప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ వారికి గరీస్ గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ వల్ల కలిగే అగ్ని ప్రమాదాలు, వాటిని అరికట్టే విధానంపై అవగాహన కల్పిస్తూ వారిచేత ప్రయోగ పూర్వకంగా చేయించడం జరిగింది. అగ్నిప్రమాదాల గురించి మరియు ప్రథమ చికిత్సపై జాగ్రత్తలను డెమోల ద్వారా వివరించారు. విపత్తులు సంభవించినప్పుడు వీలైనంత త్వరగా 101, 08562-24229, 9963737191 నంబర్లకు సమాచారం తెలపాలన్నారు. కార్యక్రమంలో కడప అగ్నిమాపక సిబ్బంది, గరీస గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ వెంకట రెడ్డి, వారి సిబ్బం ది, ప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య తగ్గితే పాఠశాల రద్దు

### – మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శంకరయ్య

సిద్ధవటం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



సిద్ధవటం మండల పరిధిలో ఉన్న లింగంపల్లి, కొమ్మనాయనిపల్లి, మాధ వరం-1, 2,3 వార్డులు, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయం గా పడిపోయిందని జులై లోపు ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల సంఖ్య పెంచకపోతే పాఠశాలలను మూత వేయడం తప్పదని ముందే కొన్ని ప్రాథమిక పాఠశాల కు తెలియజేశామని విద్యార్థులకు అందిస్తున్న మెనూ రాగి జావా విద్యా ర్థులకు నాణ్యంగా అందించాలని మండల ఎడ్యుకేషన్ అధికారి శంకరయ్య తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు.

## నిరాశ్రయులు, దివ్యాంగులకు దుస్తులు పంపిణీ

ప్రొద్దుటూరు ఏప్రిల్ 18, ప్రభాతవార్త



రంజాన్ మాసంలో ఎంతో పవిత్రమైన బడేరాత్ సందర్భంగా కమలాపురం దస్తుమియా అండ్ సన్స్ పండ్ల వ్యాపారవేత్త అయినా ఖాదర్ వల్లి ఆధ్వర్యంలో దివ్యాంగులకు నూతన దుస్తులు మామిడి పండ్లు మంగళవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం నేత దొడియం అఫ్జల్ చలపతిరావు మాట్లాడుతూ కీర్తిశేషులు ఆలీ షేక్ జ్ఞాపకార్థం రంజాన్ మాసంలో 14 సంవత్సరాల నుంచి దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఆనందకరమన్నారు జకాత్ ఆసరాగా ఉన్నంతలో కొంత ధనమైన పేదలకు పంచాలని దైవం సూచించి నట్లు తెలిపారు. కేవలం రంజాన్ పండుగనే కాక దస్తగిరి స్వామి పండుగ రోజున కుల మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న దస్తుమియా అండ్ సన్స్ అధినేత ఖాదర్‌వలీకి కృతజ్ఞతలు తెలిపారు. షేక్ ఖాదర్‌వలీ మాట్లాడు తూ దివ్యాంగులకు సేవ చేయడం భగవంతుడు తమకు ఇచ్చిన దైవకార్యమని తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మౌలాని రబ్బాని నూరి ఆరాఫత్ అతీఫ్ తైవా అంజుమ్ అలీ షేర్ తాహిర్ హుస్సేన్ షఫీ ఉల్లా అబ్దుల్ రవూఫ్, వాలంటీర్ బాబమ్మ సావిత్రి సుభాన్‌బి భాష, సంజీవ్ కుమార్, శ్రీను, అంజనీ కుమార్, నాగరాజు, ఖాదర్ పాల్గొన్నారు.

## ములకల చెరువులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

ములకల చెరువు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇన్‌ఛార్జి శంకర్ యాదవ్ ఆదే శాల మేరకు ములకల చెరువు మండల తెదేపా కన్వీనర్ పాలగల సిద్దప్ప ఆధ్వర్యంలో మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ములకల చెరువు మండల కేంద్రంలోని నల్లగుట్ట, రాజీవ్ కాలనీలలో గుడుపల్లి పంచాయతీలోని కోటపల్లి గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను ప్రజలకు పంచుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలకు తెలియజేశారు. విద్యుత్తు ఛార్జీలు, పెట్రోలు, డీజిల్ ధరల పెంపు, నిత్యావసర వస్తువుల పెంపు, ఇసుక మాఫియా వంటి వాటి గురించి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జి చెన్నకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు ఇమాం బాషా, శివన్న, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోము, నాయీ బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు కేశవులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రంగాల శ్రీనివాసులు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్టా హరి, గ్రామ కమిటీ కార్యదర్శి షామీర్, బూత్ కన్వీనర్ రెడ్డప్ప, చెన్నకేశవ, వవిజయ్‌కుమార్, రసూల్, కుళాయప్ప, విజ్జి, బషీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరరాయి నల్లగంగమ్మ తల్లి తిరునాళ్లను దిగ్విజయం చేద్దాం

### – తిరునాళ్ల మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



సమిష్టి కృషితో సంబేపల్లె శ్రీదేవర రాయి నల్లగంగమ్మ తల్లి తిరునాళ్లను దిగ్వి జయం చేద్దామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మే నెల 5న జరగనున్న సంబే పల్లె గ్రామంలోని శ్రీదేవర రాయి నల్లగంగమ్మ తిరునాళ్ల మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. దాతల సహకారం, అందరి కృషితో తిరునాళ్లను విజయవంతం చేసి ఆలయ ఖ్యాతిని పెంపొందిం చాలని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్ర నాయుడు, శ్రీదేవర రాయి ఆలయ నిర్మాణ కర్త, ధర్మకర్తల మండలి ఛైర్మన్ మునగా మురళీ స్వామి, వీవీ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌లు అంచల రామచంద్ర, వెంకట రమణ నాయ క్, ఎంపీటీసీలు, భద్రయ్య, శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవపట్ల వెంకటరామి రెడ్డి, నూర్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి వడ్డీ వెంకటరమణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గడి కోట చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ పల్లారమేష్, పోస్టర్లదాత వంగిమళ్ల వేణు గోపాల్‌రెడ్డి, మోటకట్ల జేసీబీ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఆగదు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉద్యోగులు సీపీఎస్ ప్రభు త్వ ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి సమస్యలు పరిష్కరిం చాలని ఏపీజేఏసీ అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణకుమార్ అన్నా రు. సమస్యలు సత్వరం పరిష్కరించకపోతే ఈ ఉద్యమం ఇంతటితో ఆగదమని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఏపీలోని ప్రభుత్వ, ఉపా ధ్యాయ, రిటైర్డ్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి నెలకొం దని త్వరగా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. 1వ తేదీ లోపే జీతాలు, పెన్షన్లు చెల్లించాలని, 11వ పీఆర్‌సీ ప్రతిపాదించిన స్కేల్ బయట పెట్టాలన్నారు. 11వ పీఆర్‌సీ అరియర్స్ చెల్లించాలని 12వ పీఆర్‌సీ కమిషనర్ వెంటనే నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు కొత్త డీఏలను విడుదల చేయాలని పెన్షనర్లకు చెల్లించాల్సి న డీఆర్‌లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్త జిల్లా కేంద్రా లన్నిటిలోనూ 16శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలన్నారు. ధర్నా కార్యక్రమంలో వెట ర్నరీ డా.అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివరామిరెడ్డి, సుధాకర్, రాష్ట్ర భాషా ఉపాధ్యాయ సంఘం నాయకులు అంకాల్ కొండయ్య, పల్లా భాస్క ర్, కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ నాయకులు మురళీ, శ్రీనివాసులురెడ్డి, నాయకులు అనురాధ, సర్వశిక్ష అభియాన్ డిపార్ట్‌మెంట్ నాయ కులు వెంకటే శ్వర్లు, హెడ్‌మాస్టర్ అసోసియేషన్ నాయకులు వెంకట సుబ్బారెడ్డి పాల్గొని ప్రసంగిం చారు. ధర్నాను జయప్రదం చేసినందుకు ఏపీజేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ కృష్ణకుమార్ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

## వైసీపీది అసమర్థ పాలన

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



వైసీపీ అసమర్థ పాలనతో రాష్ట్రం భ్రష్టు పట్టిపోయిందని రాయచోటి నియో జక వర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా మం గళవారం జీఎంఆర్ కాలనీ మద్దిరేవుల ఈడిగపల్లి మార్లవాండ్లపల్లి సోముల వాండ్లపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. నవరత్నాల పేరుతో ప్రజలు నట్టేట ముంచారని పన్నులు పేరుతో ప్రజల నుంచి 70శాతం వసూలు చేసి 30శాతం ప్రజలకు ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలు నడిపించాలని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన దుయ్య పట్టారు. అధికారం వచ్చినప్పటి నుంచి ప్రజలకు అబద్దాలు చెప్పి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో తెదేపాకు ఓటు వేసి చంద్రబాబును సీఎంగా గెలిపించు కోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమ్మ, బూడిదగుంట పల్లె సర్పంచ్ శేఖర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి, గంగయ్య, సుబ్బ రాజు, దిలీప్, రాజు, రాఘవరెడ్డి, నాగేంద్ర, భాస్కర్‌రాజు, శంకర్ రాజు, చిన్న ఓబుల్‌రెడ్డి, రమణయ్య, బాలకృష్ణ, నాగార్జున, ఆంజనేయులు, శంకరయ్య, రవి రెడ్డి, వాసుదేవరెడ్డి, సిద్ద, వెంకట రామిరెడ్డి, దేవనాథ్‌రెడ్డి, ఓబులేసు, చిన్న రాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన యువగళం పాదయాత్ర

బి.కొత్తకోట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని యువగళం పాదయాత్రలో టీడీపీ శ్రేణుల్లో కొత్తదనం ఉరకలేస్తున్నదని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మోటుకు శివ అన్నా రు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి.కొత్త కోట మండలం గట్టు గ్రామంలోని దిన్నె మీదపల్లె, గుండ్లపల్లె, శీతివారిపల్లె రాష్ట్రా నికి ఇదేం కర్మ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యలు, ఇసుక అక్రమ రవాణా, విద్యుత్తు ఛార్జీలు పెంపు, ఆర్టీసీ, గ్యాస్ సిలిండర్ పెంపుపై ప్రజల్లో అవ గాహన కల్పించి పోస్టర్లను అందించారు. ఈ అసమర్థ ప్రభుత్వం పనితీరుపై గడప గడపకు ప్రజలను అడిగి తెలుసుకొని వారి నుంచి పూర్తి వ్యతిరేకత రావడం విశేషం. కార్యక్రమంలో గట్టు గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డన్న, అనసూయమ్మ, శీతివారిపల్లి రెడ్డప్ప, రవి, టీడీపీ కార్య కర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

దువ్వూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయంలో 2023-24 సంవత్స రానికి గాను ఇంటర్, 6వ తరగతిలో విద్యార్థినిల ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి మల్లేశ్వరి తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో ప్రవేశాలకు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు అంద జేయాలన్నారు. 6లో 40, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 40సీట్లు ఖాళీలున్నాయన్నారు. వివరాలకు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

## ఐఎన్‌టిఎస్‌ఓలో శ్రీచైతన్య విజయభేరి

ప్రొద్దుటూరుఅర్బన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త




సోమవారం విడుదలయిన ఐయన్టియస్ఓ లెవల్-2 పరీక్షా ఫలితా లలో (8) సాయి రాజేశ్వరి కాలనీలో వుండే శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 411 మంది అత్యు త్తమ ప్రతిభను కనపరచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బ య్య, పాఠశాల ఏజియమ్ నాగిరెడ్డి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు మాట్లాడుతూ పట్టణంలోని రెండవ బ్రాంచ్లో 1,2,3,4,5 బహుమ తుల్లో ఒక గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్టాప్, బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు 31, గోల్డ్ మెడల్స్ 26, గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ 99 మందికి, మెరిట్ సర్టిఫికెట్స్ 237 మందికి, స్పెషల్ ప్రైజస్ గోల్డ్ మెడల్స్ 11 మందికి లభించాయన్నారు. ప్రతి సంవత్సరం ఈ పాఠశాల నుండి గ్రాండ్ ప్రైజ్ ల్యాప్టాప్ రావడం హర్షదాయకమన్నారు. ఈ పాఠశాలలో అకడమిక్స్‌లో పాటు విద్యార్థుల నైపుణ్యాన్ని బహిర్గతపరిచే ఎన్నో రకాల ఒలంపియాడ్ పరీక్షలకు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థులను తర్ఫాదు వీణాకుమారి, అకడమిక్ డీన్ జనార్ధన్, సిబ్యాచ్ ఇం చార్జ్ విశ్వనాద్, ప్రైమరీ ఇంచార్జ్ రాజీవి, ఒలంపియాడ్ ఇంచార్జు, ఉపాధ్యాయులు ప్రైజస్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

## కుష్టువ్యాధిగ్రస్తులకు ఎంసిఆర్ పాదరక్షలు పంపిణీ

### జిల్లా కుష్టు, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వల్లీ

ఖాజీపేట ఏప్రిల్ 18, ప్రభాతవార్త



ఖాజీపేట మండల పరిధి లోని ఖాజీపేట, మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని 11 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు సూక్ష్మ కణ రబ్బరు (యంసిఆర్) పాదరక్షలను ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారు లు డాక్టర్ ఎస్. ముబీన్, ఎస్. ఆయేషా సుల్తానా ఆధ్వర్యంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి, జిల్లా కుష్టు, క్షయ వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ ఎస్. ఖాదర్ వల్లీ పంపిణి చేశారు. వేసవి కాలంలో చెప్పులు లేకుండా తిరగడం వలన వాళ్ళ కాళ్లకు బొబ్బలు వస్తాయని అందువలన రబ్బ రు చెప్పులు పంపిణి చేయడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారి వెంట ఫిజియోథెరపిస్ట్ విక్టర్ మనో హర్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి మాచనూరు రాఘవయ్య, సిహెచ్‌ఓ వెంకట సుబ్బమ్మ, ఆశానోడల్ పర్సన్ అరుణకుమారి, సూపర్‌వైజర్ సునీల్ కుమార్, ఆశా కార్యకర్తలు ఉమా మహేశ్వరీ, వెంకట సులోచన, ఎలిసమ్మ, పద్మావతి, కుష్టు వ్యాధిగ్రస్థులు పాల్గొన్నారు.

## ఆటో మొబైల్స్ స్పేర్‌పార్ట్స్ షాపులపై చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

జమ్మలమడుగు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:




జమ్మలమడుగు పట్టణంలో దాదాపు అనేక ఆటో మొబైల్స్ స్పేర్ పార్ట్స్ షాపు లు అనేకంగా ఉన్నాయని సీఐటీయూ పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఆదాము, దాసరి విజయ్ మా ట్లాడుతూ ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ షాపుల వద్దకు ఆటోలు బైకులు ట్రాక్టర్లు నిత్య వందల సంఖ్యలో స్పేర్ పార్ట్స్‌కు రావడం జరుగు తోందన్నారు. షాపునకు వచ్చిన ప్రతి వాహన స్పేర్ పార్ట్స్‌కు బిల్లులు లేకుండా వాటికి వేసిన స్పేర్ పార్ట్స్‌ను ఎంఆర్‌పీ రేట్ల కంటే అత్యధికంగా వసూలు చేస్తూ అధికంగా ఆదాయాన్ని రాబడుతున్నారన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి ఆటో తోలితే వచ్చే ఆదాయం ఆటో స్పేర్ పార్ట్స్ ఖర్చులకే సరిపో తుందన్నారు. ఇంకా పేద బడుగు బలహీన వర్గాలైన చిన్న కుటుంబాల ఆటోలపై జీవనం సాగి స్తున్నారు. ఇలా ఆటో ఎక్కడైనా రిపేరు అయితే స్పేర్ పార్ట్స్‌కు వెళ్లి తెచ్చుకోవా ల్సి ఉన్నప్పుడు బిల్లు లేకుండా అధిక రేట్లకు అమ్ముతూ ఇష్టం వచ్చినట్లు బిల్లు లేకుండా అధిక రేట్లకు అమ్ముతు దోపిడీ చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ షాపులపై సంబంధిత అధికారులు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అబ్రహాం, మన్సూర్, శ్రీను పాల్గొన్నారు.

## కడపలో చంద్రబాబుకు నిరసన సెగ

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 18, ప్రభాతవార:



మాజీ సీఎం నారా చంద్రబాబు కాన్వాయ్ వెళ్లే మార్గంలో వైకాపా నాయ కులు నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో నిర సన ప్రదర్శించారు. పోలీసులు నిరసన కారులను అరెస్టు చేశారు. అనంతరం వదిలిపెట్టారు. వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ దళితులను కించపరిచేలా మాట్లాడిన నారా లోకేష్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళి తుల విదేశీ విద్య విషయంలో లోకేష్ అనుచిత వ్యాఖ్యలు చేశారని మండి పడ్డారు. గతంలో దళితుల పట్ల తెదేపా అధి నేత చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. తాజాగా లోకేష్ వ్యాఖ్యలతో దళితుల మన స్తాపం చెందారన్నారు. దళితులకు క్షమాపణ చెప్పాలని కోరారు. నిరసన కార్యక్రమంలో సోషల్‌వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, వైఎస్ ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుండ్లపల్లి గరుడాద్రి, నగర అధ్యక్షుడు సుబ్బా రెడ్డి, డైరెక్టర్ పల్లెంకొండు సంపత్‌కుమార్, కార్పొరేటర్లు చెన్నయ్య, కె.బాబు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దత్తసాయి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు చైతన్య, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి త్యాగరాజు, నాయకులు లక్ష్మినారాయణ, బండిబాబు, వైకాపా నాయకురాళ్లు చైతల్య, మరియ, తుల సమ్మ, సుశీలమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

## చంద్రబాబుతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న రమేష్ కుమార్ రెడ్డి

రాయచోటి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి మం గళవారం కడప పట్టణం పెద్ద దర్గాలో రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం నారా చంద్రబాబు నాయుడు రాయ చోటి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని చంద్రబాబు నాయుడు సూచించారు రమేష్ కుమార్ రెడ్డి వెంట తన అనుచరులు పాల్గొన్నారు

# ధరలు లేక పొలాల్లోనే టమోటాలు

## భారీగా నష్టపోతున్న కరువు రైతులు

మదనపల్లె, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



గత కొన్నాళ్ళుగా టమోటాకు ధరలు లేకపోవడంతో రైతులు భారీగా నష్టాలు చవిచూస్తున్నాయి. కోతకు వచ్చిన టమోటాలు ధరలు లేకపోవడం వల్ల పొలాల్లోనే వదిలివేస్తున్నారు. లక్షలాది రుపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన టమోటాలు గత నాలుగు నెలలుగా ధరలు పతనదశలోనే ఉంటున్నాయి. టమోటాకు బయట ప్రాంతాల్లో డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు తగ్గుతున్నాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. దిగుబడి తక్కువుగా ఉన్నా ధరలు మాత్రం అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల పలువురు రైతులు టమోటాను పొలాల్లోనే వదిలివేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో టమోటా పంటను రైతులు జీవనాధార పంటగా సాగు చేస్తున్నారు. ప్రతి రైతు వ్యవసాయ బోరు కింద టమోటా పంటను సాగు చేయడం జరుగుతుంది. ఏడాది పొడవునా సాగు చేసే టమోటాకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు అన్ని విధాల నష్టపోతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్ రాష్ట్రంలోనే పేరు పొందింది. మంగళవారం పదికేజీల బాక్స్ రెండవ రకం రూ.60నుంచి 50ల వరకు ధర పలికింది. ఈ ధరలతో రైతుకు కూలీలు కూడా గిట్టుబాటు కావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి టమోటా రైతుకు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్దే ధ్యేయం

## ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

కురబలకోట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



మహిళల ఆర్థికాభివృద్దే జగనన్న ప్రభుత్వం ధ్యేయమని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నా రు. మంగళవారం కురబలకోట మండలం గౌనివారిపల్లె వద్ద ఉన్న కేఎస్ఆర్ కళ్యాణ మండపంలో మూడవ విడత జగనన్న ఆసరా కింద స్వయంసహాయక గ్రూపు మహిళలకు మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కళ్ళల్లో ఆనందాన్ని చూడాలన్న జగనన్న ఆశయం మేరకు మహిళల పేరిటే ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరుగుతోందని తెలిపారు. వారి సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఎం చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. మహిళలు తమకు అన్ని విదాలుగా మద్దతు పలకాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. మండలంలోని 9128మంది మహిళా సభ్యులకు రూ.7.86కోట్లు చెక్కును ఎమ్మెల్యే మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు, మార్కెట్ ఛైర్మెన్ ఉమా పతిరెడ్డి, వైస్ ఎంపిపిలు రమణారెడ్డి, భూదేవి, సర్పంచ్‌లు పోరెడ్డి విశ్వ నాథ్‌రెడ్డి, ఆర్‌కె.క్రిష్టారెడ్డి, సుజాత, సోమిరెడ్డి, ఆర్‌బికె. ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, ఎంపిటిసిలు, నాయకులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్స్ చోరీ కేసులో నిందితుడు అరెస్టు

## రూ.110లక్షల విలవ చేసే 14వాహనాలు స్వాధీనం

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



మోటార్ సైకిల్ చోరీ కేసులో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మదనపల్లె సబ్ డివిజన్‌ల్ పోలీస్ అధికారి కేశప్ప, రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణలు తెలిపారు. నిందితుని వద్ద నుంచి రూ.10లక్షలు విలువ చేసే 14ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొన్నారు. డిఎస్‌పి కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని దేవళంవీధికి చెందిన షేక్ సైసాఅలీ, గుర్రం కొండ మండలం సంఘసముద్రం పంచాయితీ కొత్తపల్లెకు చెందిన కమాల్‌బాషా కుమారుడు పఠాన్‌నూర్‌మొహమ్మద్ ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడే వారు. మంగళవారం పటాన్ నూర్ మహమ్మద్ అన్నమయ్యసర్కిల్‌లో ద్విచక్రవాహన చోరీకి యత్నిస్తుండగా గుర్తించిన పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసు కొన్నారు. అదుపులోకి తీసుకొన్న వ్యక్తిని సిఐ విచారణ చేస్తుండగా మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. వీరిద్దరూ కలసి 14 వాహనాలు చోరీ చేసినట్లు గుర్తించారు. చోరీ చేసిన వాహనాలను గుర్రంకొండ మండలం సంఘసముద్రం పంచాయితీ కొత్తపల్లె అటవీ ప్రాంతంలో దాచినట్లు విచారణలో తెలియడంతో పోలీసులు అక్కడికి చేరుకొని మొత్తం వాహనాలను స్వాధీనం చేసుకొన్నారు. డిఎస్‌పి, సిఐలు పట్టుబడిన వాహనాలను రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 10, తాలూకా పోలీస్‌స్టేషనర్ పరిధిలో రెండు వాహనాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ వాహనదారులు జిపిఆర్ఎస్, సెక్యూరిటీ అలారం వంటివి అమర్చుకోవాలని సూచించారు. నిందుతున్ని అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభ చూపిన సిఐ మురళీక్రిష్ణ, ఎస్ఐ చంద్ర మోహన్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్స్ మునిరత్నం, రెడ్డిప్రసాద్, భద్రనాయక్, రెడ్డిశేఖర్‌ను డిఎస్‌పి అభినందించారు.

# నారామాకులతాండాలో పోలీసులు కార్డెన్‌సెర్చ్

## రికార్డులేని వాహనాలు సీజ్ - 5000లీటర్ల ఊట ధ్వంసం

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :





మదనపల్లె డిఎస్‌పి కేశప్ప ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని నార్మల్ తాండాలో పోలీసులు, ఎస్ఈబి అధికారులు సంయుక్తంగా కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. కార్డెన్‌సెర్చ్‌లో 5000లీటర్ల సారా ఊటను ధ్వంసం చేయడంతో పాటు 50లీటర్ల సారా, 50కేజీల నల్లబెల్లం, సారా తయారీకి వినియోగించే తుమ్మ చెక్క, రికార్డులేని రెండు ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకొన్నట్లు డిఎస్‌పి తెలిపారు. గ్రామంలో పోలీసులు రావడం గుర్తించిన సారా తయారీదారులు బెల్లంకు నిప్పుపెట్టారు. సూరు 500కేజీల బెల్లం మంటల్లో కాలిపోయినట్లు పోలీసులు గుర్తించారు. మంగళశారం తెల్లవారుజామున డిఎస్‌పి కేశప్ప, ఎస్ఈబిఏఈఎస్ రాదాక్రిష్ణ, తాలూకా సిఐ సత్యనారాయణల ఆధ్వర్యంలో సుమారు 100మంది పోలీసులతో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి గంగాదర్‌రావు ఆదేశాల మేరకు సారా తయారీ, విక్రయాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో నారామాకులతాండాలో సారా తయారీ ఎక్కువుగా ఉండడంతో జిల్లా ఎస్‌పి గ్రామాన్ని సందర్శించి ప్రజలకుఅవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సారా తయారు చేసినా అమ్మినా కఠిన చర్యలు తప్పవన్నారు. సారా విక్రయదారులపై రౌడీషీట్లు కూడా తెరవడం జరుగుతుందన్నారు. మొదటి సారి పట్టుబడిన వారిపై బెండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఒకపై తరచూ డివిజన్ పరిధిలోని అన్ని తాండాల్లో కార్డెన్‌సెర్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సారాతో పాటు కర్నాటక అక్రమ మద్యం రవాణా, గంజాయి, గుట్కా విక్రయాలపై కూడా దాడులు నిర్వహిస్తామన్నారు. ఎక్కడైనా అసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్ఈబిఏఈఎస్ రాదాక్రిష్ణ మాట్లాడుతూ సారా విక్రయాలపై ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. సారా కేసులో పలుమార్లు పట్టుబడిన నిందితులపై పీడియాక్ట్ చేయడం కోసం జిల్లా అధికారులకు సిపారసు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. సారా తాగినవారు చాలా మంది అనారోగ్యం పాలు కావడం జరిగిందన్నారు. వీరి వెంట సిఐ సత్యనారాయణ ఉన్నారు.

# శిశుమరణాలు, మాతృమరణాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఇమ్యునిజేషన్ అధికారిణి ఉషశ్రీ

కలికిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో శిశుమరణాలు, మాతృమరణాలు జరగకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్న మయ్య జిల్లా ఇమ్యునిజేషన్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ వైద్యసిబ్బందిని ఆదేవిం చారు. మంగళవారం మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నివారణ టీకాలపై వైద్యసిబ్బందికి ఆశా కార్యకర్తలకి అవగాహన కార్యక్రమం వైద్యాధికారి చిన్నరెడ్డప్ప ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికారిణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులను వైద్యసిబ్బంది నమోదు చేసి సుమారు నాలుగుసార్లు అయినా వైద్యాధికారుల వద్దకు తసుకొనివచ్చి చికిత్సలు చేయించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు గర్భవతులకు ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే వైద్యాధికారులకు సమాచారం అందించాలన్నారు. చిన్నారులకు గర్భవతులకు ప్రభుత్వం అందించే టీకాలు సకాలంలో వేయించి ఆరోగ్యవంగా ఉండేటట్లు చూడాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు చిన్నరెడ్డప్ప, కావ్య గంధ, సిహెచ్‌ఓలు ఇందిరాదేవి, లక్ష్మినారాయణ, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొగన్నారు.

# పాఠశాల యాజమాన్యం కొమ్ముకాస్తున్న వారిపై ఫిర్యాదు

పీలేరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్తః



దొడ్డిపల్లె పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న తపస్య పాఠశాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు లేవు, వ్యవసయ భూమిలో కమర్షియల్ బిల్డింగ్ కడుతున్న సంబంధిత ల్యాండ్ కన్వర్షన్ మండల రెవెన్యూ అధికారులు నుంచి తీసుకోలేదు ఆతరువాత గ్రామ పంచాయతీ నుంచి లేఅవుట్ అప్రూవల్ కూడా తీసుకోలేదు, ఇవేమీ లేకుండి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి, సంబంధిత అధికారులు పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, మండలాల రెవెన్యూ అధికారికి అనేక మార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదు,ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేస్తున్నారు. ఈ విషయంపై మండల విద్యాధికారి ఫిర్యాదు చేసిన పట్టించుకోని పక్షంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఏఐ వైఎఫ్ జిల్లా అధ్యక్షులు టీఎల్ వెంకటేష్, డీబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్దె భానుప్రకాష్ తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఇలాంటి పాఠశాలలపై యాజమాన్యానికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ప్రజల చేరువలో మన ప్రభుత్వం

కలకడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్తః



ప్రజలకు చేరువలో మన ప్రభుత్వం ప్రజలకు అండగా ఉన్నదని రాజంపేట నియోజకవర్గం ఎంపీ పెద్దరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీపీ శ్రీదేవిరవికుమార్ ఆధ్వర్యంలో కలకడ, గుర్రంకొండ మండలాలలో గడప గడపకు మనప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు హాజరై మాట్లాడుతూ ప్రజలకు వారి అభివృద్ధి కోసం మన రాష్ట్ర సీఎం మరెన్నో పథకాలను ఏర్పాటుచేస్తున్నారన్నారు. ఎవరు ఏవిధంగా ఎన్ని రకాలుగా ప్రభుత్వాన్ని విమర్శించిన అడ్డుకున్న ప్రజల కొరకు ఏర్పాటు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలు ఆగవని ప్రజల అభివద్ధి కోసం మన రాష్ట్ర సీఎం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. అర్హులైన పేద ప్రజలకు పక్కా గృహాలను మంజూరు చేయడం, ఆగృహాలకు పట్టాలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# మా భవిష్యత్తు పవన్... మాకు వద్దు జగన్

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



రాష్ట్రంలో మా భవిష్యత్తు పవన్ కళ్యాణ్ అని మాకు వద్దు జగన్ అని రైల్వేకోడూరుకు చెందిన జనసేన కార్యకర్త లు అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రజా పార్టీ కానందువల్లే స్టిక్కర్ పార్టీగా మారిదని వారు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి పార్టీకి ఇవే చివరి ఎన్నికలు అని రైల్వేకోడూరు జనసేనపార్టీ తరపున తెలియజేస్తున్నామని, ప్రజాక్షేత్రంలో స్టిక్కర్ పార్టీలకు స్థానం లేదని జనసేన ప్రభుత్వంలోకి రాగానే ప్రజాప్రభుత్వం పరిపాలన అందిస్తామని ప్రతిఒక్కరు జనసేనకు అండగా నిలవాలని పిలుపు నిస్తున్నామని, రాబోయే రోజుల్లో పవన్‌కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరిచే విధంగా సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో కొండేటి వెంకటరమణ, అంటిశెట్టి మణి, శివకుమార్, ప్రసాద్, ముత్యాల కిషోర్, నగిరిపాటి మహేష్, కుప్పాల ధనుంజయ్య, గిరిధర్, రవిశంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

# ఘనంగా బడేరాత్‌లో ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని జామియా మసీదు నందు మంగళ వారం రాత్రి ముస్లింలతో ప్రార్థనల్లో పాల్గొని ఆయన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆయన ముస్లిం పెద్దలతో బుధవారం జరగ బోయే ఇఫ్తార్‌విందుకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటరీ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. మతసామరస్యాలకు అనుగుణంగా ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ముస్లిం ఈ కార్యక్రమంలో పాల్గొని అల్లా దీవెనలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, మైనార్టీ నాయకులు కోడూరు మస్తాన్, అబ్బాస్, ముజీబ్, వైఎస్ కరి ముల్లా, ఎస్.సలీమ్, బషీర్, రవూఫ్‌తో పాటు రైల్వేకోడూరు సిఐ ఎస్.విశ్వ నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా

నందలూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతి గాంధీనగర్, తోటపాలెం పరిధిలో జనాబ్ ఎస్‌టిఖాన్ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో దాతలు అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, ఎజిపి షమివుల్లాఖాన్, నడివీధి సుధాకర్, సయ్యద్‌బాషా రంజాన్ తోఫాను పేద ముస్లిం మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్టీ కలీముల్లాఖాన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా పవిత్ర మాసపు రంజాన్ పండుగను పురస్కరించుకొని అందరితో సమానంగా బీదవారు కూడా పండుగను సంతోషంతో జరుపుకోవాలని ఒకే మానవతా దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని ప్రతియేటా దాతల సహాయంతో దిగ్విజయంగా చేస్తున్నామని దాదాపు లక్ష రూపాయల నిత్యావసర సకులను పంపిణీ చేసినట్టు తెలిపారు. అల్లా దీవెనల వల్ల సహకరిస్తున్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# సంక్షేమ ఫలాలు అందించిన జగన్‌ను ఆదరించండి

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సంక్షేమ ఫలాలను నేరుగా లబ్దిదారు లకే అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైకాపా జిల్లా నేత బొల్లినేని రామ్మోహన్ నాయుడు, రాజంపేట మండల గ్రామీణ కన్వీనర్ వెలగచర్ల గంగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్య క్రమంలో భాగంగా వారు గ్రామంలో పర్యటించారు. ప్రధానంగా మహిళలను కలిసి కరపత్రాలను అందజేశారు. స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ప్రజ లకు వారు రానున్న ఎన్నికల్లో జగన్‌కు అండగా నిలవాలని కోరారు.

# 5వ రోజు అగ్నిమాపక వారోత్సవాలు



పీలేరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్తః

తిరుపతిరోడ్డు మార్గంలోని ఇండి యన్ పెట్రోలు బంకు వద్ద పనిచేసే సిబ్బ ందికి ఆయిల్ ఫైర్స్ పై అవగాహన సదస్సు, వివిధ రకాల ఫైర్సు వస్తే ఎలా ఆపాలి అనేవిధానం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారి సుబ్బరాజు, శ్యాంప్రకాష్, నాగిరెడ్డి హేమాద్రిరెడ్డి కష్ణమూర్తి, శ్రీనివా సులు, వెంకటేష్, వెంకటరమణ, రెడ్డిశేఖర్, షఫీ, షకీల్‌నవాజ్ పాల్గొన్నారు.

# మా నమ్మకం నువ్వే జగనన్న

రామసముద్రం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



మండలంలోని కురిజల పంచాయతీలో దొడ్డిపల్లె ఆనంద్, కాప్పల్లె సర్పంచ్ తిపత్రాజులు ప్రతి గడప గడపకు వెళ్ళి సిఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకొన్నారు. గృహసారదులు, వాలంటీర్లు. సిబ్బంది కలిసి ప్రతి ఇంటిని జగనన్న మా నమ్మకం నువ్వే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో నవరత్నాలు భాగం గా ప్రతి ఇంటిలో ఏ సమస్య ఉన్నా సచివాలయ వాలంటీర్లు ద్వారా చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మసీదు నిర్మాణానికి జనసేన నాయకులు వితరణ

మదనపల్లె, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



రూరల్ మండలం పోతబోలులో మసీదు నిర్వహణ, మరమ్మత్తులకు గానూ జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి రూ.10వేలు ముస్లిం మతపెద్దలకు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ మసీదుల అభివృద్ధి కోసం ఇటీవల రూ.25లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈయన స్ఫూర్తితోనే తన వంతు సహాయ సహకారాలు అందించానన్నారు. కార్యక్రమంలో మతగురువులు మహమ్మద్‌పూర్‌ఖాన్, హైదర్‌సాబ్, షంషీర్, ఆదాంసాబ్, మహబూబ్‌బాషా, జనసేన నాయకులు జంగాల శివరామ్, అడప సురేంద్ర, జగదీష్ పాల్గొన్నారు.

# గ్యాస్ గోదాం వద్ద జాగ్రత్తలు పాటించాలి

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



హెచ్‌పీ గ్యాస్ గోదాం వద్ద అక్కడ పని చేస్తున్న సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక అధికారి బాల హు సేన్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా మంగళవారం హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ యజమాని మనో హర్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె హెచ్‌పీ గ్యాస్ గోదాం వద్ద కరత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారి హుసేన్ మాట్లాడుతూ గోదాంలో గ్యాస్ నిల్వ ఉన్నప్పుడు ఎక్కడైనా సిలిండర్ లీకైతే వాడు తీసుకొని జాగ్రత్తల గురించి వివరించారు. పెట్రోలు బంకు వద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకొనే జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది సాయి, సుదర్శన్, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

# భూకబ్జాను అడ్డుకొన్న టిడిపి నాయకులు

మదనపల్లె, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :

రూరల్ మండలం చీకలుబైలులోని బెంగుళూరు రోడ్డులోని పెట్రోల్‌బంకు ఎదురుగా ఉన్న ఖాళీస్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతుండడంతో టిడిపి నాయకులు అడ్డుకొన్నారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అధ్వర్యంలో భూకబ్జాను అడ్డుకొని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

# రంజాన్ మాసం సందర్భంగా చీరల పంపిణీ

ప్రొద్దుటూరు ఏప్రిల్ 18, ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ వడ్ల ఖలీలుల్లా మరియు వైసిపి నాయకులు పట్ల దాదా పీర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా సుమారు వెయ్యిమంది మహిళలకు మంగళవారం చీరలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో అల్లాపై విశ్వాసంతో ముస్లిం సోదరులు ఎంతో నియమనిష్టలతో ఉపవాస దీక్షలు చేస్తారన్నారు అలాంటి ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు అల్లాకు దగ్గరవు తారని తెలిపారు. వడ్ల దాదాపీర్ మాట్లాడుతూ తన కుమారుడు వడ్ల ఖలీ ఉల్లా 23వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన సందర్భంగా నాలుగు సంవత్స రాలు గా వాటిలోని మహిళలకు రంజాన్ సందర్భంగా చీరలు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి మాసంలో మహిళలకు తన చేతిలో మీదుగా పంపిణీ చేయడం సంతోషకరమన్నారుఈ కార్యక్రమంలో 25వ వార్డు వైసిపి ఇన్చార్జి షేక్ నూరి జమాల్ బాషా ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్దులకు చేయూత అభినందనీయం

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలో ఉండే అనాథ వృద్ధులకు మంగళవారం డా॥ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వినోద్ జన్మ దినోత్సవం పురస్కరించుకొని అల్పాహారం, తినుబండారాలు, పండ్లను ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, 12వ వార్డు ఇన్‌ఛార్జ్ తోటా నాగేశ్వరరావు, పోతిరెడ్డి గంగిరెడ్డి చేతుల మీదుగా వితరణ చేశారు. అనంతరం పలువురు వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వినోద్‌కు తినిపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన స్టేట్ డైరెక్టర్ సుందర రామి రెడ్డి మాట్లాడుతూ అనేక కారణాలతో ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు చేయూతనివ్వడం సంతోషకరం అన్నారు. వృద్ధుల బాగోగులను చూసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ సేవలను అభినం దించారు. అనాథ వృద్ధులకు అవసరమైన సహాయ సహకారాలు అందజేసేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

# దివ్యాంగులకు కొత్త దుస్తులు పంపిణీ

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



పట్టణంలోని కూరగాయల మార్కెట్ నందు (దస్తుమియా అండ్ సన్స్) పండ్ల వ్యాపారవేత్త ఖాదర్‌వల్లీ ఆధ్వర్యంలో మంగళవారం బడేరాత్ సందర్భంగా విభిన్న ప్రతిభా వంతులకు (దివ్యాంగులు) నూతన దుస్తులు, మామిడి పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం నేత దొడియం అఫ్జల్, చలపతిరావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు తమ సంపదలో కొంత భాగాన్ని పేదలకు దాన ధర్మాలు చేస్తారు. కీర్తిశేషులు అలీషేక్ జ్ఞాపకార్థం రంజాన్ మాసంలో 14 సంవత్సరాల నుంచి దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఆనందకరమైన విషయమని తెలిపారు. కుల మతాలకు అతీంగా దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించి సేవా కార్యక్రమాలు చేస్తున్న దస్తుమియా అండ్ సన్స్ ఖాదర్ వల్లీకి కృతజ్ఞతలు తెలిపారు. ఖాదర్ వలీ మాట్లాడుతూ దివ్యాంగులకు ఎసేవ చేయడం భగవం తుడు తమకిచ్చిన దైవ కార్యమని తెలిపారు. కుటుంబ సభ్యుల సహకారంతో (మైలాని, రబ్బానీ, నూరి, అరాఫత్, అతీఫ్, తైబా, అంజుమ్, అలీ షేర్, తాహిర్ హుసేన్, షఫీవుల్లా, అబ్దుల్ రౌఫ్, కుటుంబ సభ్యులు సహకారంతో భగవంతుడు తమకు ఇచ్చిన దాంట్లో దివ్యాంగులకు తోచిన సహాయంగా కొత్త వస్త్రాలు, దుప్పట్లు, కూరగాయలు పంపిణీ, భోజన కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. ఆల్ ఆఫ్‌యా దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, వాలంటీర్ బావమ్మ, చలపతిరావు, సావిత్రి, సుభాన్‌బీ, బాషా, సంజీవ్‌కుమార్, శ్రీను, అంజనీకుమార్, నాగరాజు, ఖాదర్ పాల్గొన్నారు.

# కడపలో చంద్రబాబును కలిసిన జగన్‌రాజు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు మంగళవారం కలిశారు. కడప పర్యటనకు వచ్చిన సందర్భంగా పార్టీ అధినేతను విమానశ్రయంలో పార్టీ అధినేతను దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన వెంట అమీన్‌పీర్ దర్గా పర్యటనకు వెళ్లారు. జగన్‌రాజు వెంట రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, రాజంపేట మార్కెట్‌కమిటి మాజీ ఛైర్మన్ సురేష్‌రాజు, ఒంటిమిట్ట మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణనాయుడు, సిద్దవటం మాజీ జడ్‌పిటిసి చలమయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో వైసిపి శ్రేణుల్లో గందరగోళం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్

పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 18ప్రభాతవార్త:



స్థానిక ఆర్టీసి బస్టాండ్ సర్కిల్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) నిర్వహించిన జాతీయ ప్రచార చైతన్య బేరి సభ మంగళవారం సిపిఎం మండల కార్యదర్శి భైరవప్రసాద్ అధ్యక్షతన వహించారు. సభను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో బిజెపితో ఏ ప్రాంతీయ పార్టీ అయినా, ఏ రాష్ట్రంలో పొత్తు పెట్టుకున్నా ఆ ప్రాంతీయ పార్టీ నామరూపాలు లేకుండా అదృశ్యమైపోతున్నాయన్నారు. రాష్ట్రంలో వైసిపి, టిడిఐలు బిజెపి పొత్తు కోసం అరులు చాస్తున్నాయని వారికి అది బస్మాసురుని హస్తాలని అన్నారు. బిజెపితో ప్రాంతీయ పార్టీ పొత్తు వారికి ఉరితాదేనని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాసులు, సిపిఎం మండల కార్యదర్శి ఎస్. భైరవప్రసాద్, సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌసియాబేగం, సిపిఎం మండల కార్యదర్శి ఓబయ్య, కలస పాడు మండల కార్యదర్శి గురయ్య, విజయమ్మ, బీబీ, మేరి, రత్నమయ్య పాల్గొన్నారు.

